

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 118 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 29, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# రాజకీయాల్లో.. స్వార్థంపోవాలి

నేను "సైతం" ప్రజాసేవలో పోరాడుతున్నాను

ప్రజల కన్నీటికి కారకులు ఎవరు

అందరూ రాజకీయ సేవకులే ప్రజలు ఎందుకు ఇబ్బంది పడుతున్నారు

ప్రజల బాధల్లో భాగస్వామ్యం కావాలి

దేశంలో క్రైస్తవ సమాజం ప్రమాదంలో ఉంది

షెడ్యూల్ కులాల జోలికొస్తే తన్ని తరిమేస్తాం

అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్న బేవర్స్ బడవేగాళ్ళు

ఆత్మగౌరవంతో పనిచేయగల సమర్థతను చూపించగలను

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజల హక్కులు కాలరాయపడుతున్నాయి

దుర్బలమైన వ్యాపారాలతో రెచ్చిపోతున్న రాజకీయ నాయకులు

నా జీవితమే ప్రజాసేవకు అంకితం చేసుకున్నాను

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడానికి నన్ను నేను ప్రత్యేకంగా పరిచయం చేసుకోవాల్సిన అవసరం లేదని డాక్టర్ బరిగెల శివ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజల కన్నీటిని తుడిచే రాజకీయ నాయకులు కరువైపోతున్నారని సూటిగా తెలిపారు. ప్రజల కష్టాల్లో పాలి భాగస్తులు కావలసిన రాజకీయ నాయకులు వ్యక్తిగత స్వప్రయోజనాలతో కూడిన రాజకీయ స్వార్థాలను పెంపొందించుకుంటూ ప్రజాసేవను కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. 20 సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలను పరీక్షిస్తున్నానని

- మిగతా 2లో..




## జైభీమ్ వార్త కథనం ఎఫెక్ట్

స్మశాన వాటికలో వెలుగులు..
జైభీమ్ కథనానికి వెంటనే స్పందన
అంధకారం అంతం-రాత్రికిరాత్రే చర్యలు.
కరెంటు వైరింగ్ సరిచేసి కొత్త బల్బుల సవరణ.
పట్టణ ప్రజల విశేష ప్రశంసలు.

2



## మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు



7

## మూసీ ఒడ్డున భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు?: కేటీఆర్ నిలదీత

3

## క్రీడల పట్ల అపార అభిరుచి కలిగిన నేత - ఎమ్మెల్యే నాగరాజు

నేషనల్స్‌లో హాకీ ఆడిన ప్రజాప్రతినిధి అని ప్రశంసించిన సీఎం రేవంత్ రెడ్డి

2



## అంగన్వాడీల్లో చిన్నారులకు తొలిముద్ద పథకం ప్రారంభం

పౌష్టికాహారానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యం

హైద్రాబాద్, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)



తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చిన్నారులకు ప్రతిరోజూ ఉదయం పౌష్టికాహారం అందించే లక్ష్యంతో "తొలిముద్ద" బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ పథకాన్ని ప్రారంభిస్తూ సీఎం మాట్లాడారు. ఈ పథకం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌గా రెడీ టూ కుక్ ఆహార పదార్థాలు అందించనున్నారు. ముఖ్యంగా ఉప్మా, కిచిడీ మిక్స్ వంటి పౌష్టికాహార పదార్థాలను పిల్లలకు అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ ఆహారం సులభంగా తయారు చేసుకునే విధంగా ఉండటంతో పాటు, పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉండేలా రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. "ఆరేళ్లలోపు పిల్లలకు సరైన పోషకాహారం అందితేనే వారి భవిష్యత్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. పోషకాహార లోపం కారణంగా అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యలను నివారించేందుకు 'తొలిముద్ద' పథకాన్ని ప్రారంభించాం" అని ఆయన వివరించారు. ఇప్పటికే రాష్ట్రంలో అమలవుతున్న పోషకాహార పథకాలతో పాటు ఈ కొత్త బ్రేక్‌ఫాస్ట్ పథకం ద్వారా చిన్నారుల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ పథకం అమలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అంగన్వాడీ చిన్నారులు ఉదయం ఆహారం లోపం లేకుండా ఆరోగ్యంగా ఎదిగే అవకాశాలు పెరుగుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# క్రీడల పట్ల అపార అభిరుచి కలిగిన నేత - ఎమ్మెల్యే నాగరాజు

**నేషనల్స్‌లో హాకీ ఆడిన ప్రజాప్రతినిధి అని ప్రశంసించిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైద్రాబాద్, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నాగరాజు నేషనల్ స్థాయిలో హాకీ క్రీడాకారుడిగా పాల్గొన్నారని గుర్తుచేస్తూ, క్రీడల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, కృషి ఆదర్శప్రాయమని సీఎం కొనియాడారు. ప్రజాప్రతినిధులు ఇలాంటి క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువతకు మంచి సందేశం ఇస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని సీఎం తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి తగిన శిక్షణ, మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని అలవరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ క్రీడా పోటీల ద్వారా ప్రజాప్రతినిధుల్లో సానుకూల పోటీ భావన పెంపొందడంతో పాటు, ఆరోగ్యంపై దృష్టి పెట్టే అలవాటు ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉత్సాహంగా పాల్గొని క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.

# రాజన్న సిరిసిల్లలో జాతీయ లోక్ అదాలత్ ఘనంగా నిర్వహణ

**రాజీ మార్గమే రాజమార్గం - జిల్లా జడ్జి పి.నీరజ**




**రాజన్న సిరిసిల్ల, 28 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు కోర్టుల పరిధిలో ఉన్న కేసులను పెద్ద ఎత్తున తీసుకువచ్చారు. బాధితులు, పక్షాలు ఉత్సాహంగా పాల్గొని రాజీ మార్గంలో సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జడ్జి పి.నీరజ మాట్లాడుతూ, కేసులను సంవత్సరాల తరబడి కోర్టుల్లో కొనసాగించకుండా పరస్పర ఒప్పందంతో త్వరగా పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. “రాజీ మార్గమే రాజమార్గం” అని ఆమె స్పష్టం చేస్తూ, ప్రజలు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో పోక్సో కోర్టు జడ్జి రాధికా జైస్వల్, సీనియర్ సివిల్ జడ్జి పి. లక్ష్మణ చారి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, ఏఎస్పీ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. వారు కేసుల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించారు. జిల్లాలోని వివిధ కోర్టులకు సంబంధించిన సివిల్, క్రిమినల్, మోటార్ వెహికల్, బ్యాంకింగ్, కుటుంబ వివాదాలు వంటి పలు రకాల కేసులను లోక్ అదాలత్ పరిధిలోకి తీసుకువచ్చి పరస్పర సమ్మతితో పరిష్కరించేందుకు కృషి చేశారు. ముఖ్యంగా చిన్నచిన్న వివాదాలు, పరిహార కేసులు వేగంగా పరిష్కారం కావడంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# జైభీమ్ వార్త కథనం ఎఫెక్ట్

**స్మశాన వాటికలో వెలుగులు..**
**జైభీమ్ కథనానికి వెంటనే స్పందన**
**అంధకారం అంతం-రాత్రికిరాత్రే చర్యలు.**
**కరెంటు వైరింగ్ సరిచేసి కొత్త బల్బుల సవరణ.**
**పట్టణ ప్రజల విశేష ప్రశంసలు.**

**మార్చి 28 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ వర్ధన్నపేట)**



ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయతకు మరో ఉదాహరణగా వర్ధన్నపేటలో చోటుచేసుకున్న పరిణామం నిలిచింది. ఇటీవల జైభీమ్ దినపత్రికలో ప్రచురితమైన “వర్ధన్నపేట స్మశాన వాటిక అంధకారం... ప్రజల్లో భయం, అసౌకర్యం” అనే కథనానికి మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించారు.కథనం వెలువడిన కొద్ది గంటల్లోనే స్మశాన వాటికలో మరమ్మత్తు పనులు ప్రారంభించి, పాడైన వైరింగ్‌ను సవరించడంతో పాటు వెలుగు ఇవ్వని బల్బులను తొలగించి కొత్త బల్బులను అమర్చారు. దీంతో ఇంతకాలం అంధకారంలో మగ్గిన స్మశాన వాటికలో ఇప్పుడు వెలుగులు ప్రసరించాయి. కొందరు రైతులు ఇదే స్మశాన వాటిక పక్కనుండి వారి వారి సాగు చేస్తున్న పంట పొలాలకు వెళ్లేవారు.ఇప్పటివరకు రాత్రివేళల్లో అక్కడికి వెళ్లేందుకు భయపడుతున్న ప్రజలకు ఈ చర్యతో ఊరట లభించింది. భద్రతా సమస్యలు, అసౌకర్యాలు తగ్గిపోవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను సమయానికి వెలుగులోకి తీసుకువచ్చిన జైభీమ్ దినపత్రిక పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు.ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న బాధ్యతాయుత పాత్రికేయతకు ఇది నిదర్శనమని, ఇలాంటి కథనాలు మరిన్ని సమస్యల పరిష్కారానికి దోహదం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజకీయాల్లో” స్వార్థం” పోవాలి

మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు ప్రజలకు పెద్దగా మేలు జరిగింది ఏమీ లేదని తెలిపారు.2027లో దేశవ్యాప్తంగా అసెంబ్లీ పార్లమెంటు స్థానాలు డీలిమిటేషన్ అవుతుండగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రిజర్వుడు స్థానాలు పెరిగే ఆస్కారం ఉన్నందున ప్రజా సేవ కోసం తప్పకుండా రిజర్వుడు స్థానాన్ని కైవసం చేసుకుని ఎన్నికల బరిలో నిరుస్తానని విశ్వాసం ప్రకటించారు.రాజకీయాలు అంటే అల్లాటప్ప కాదని కోట్ల రూపాయల కుమ్మరిస్తే తప్ప పోటీలో నిలువలేమని తెలిసినప్పటికీ నిబద్ధత కలిగిన యువకునిగా జై భీమ్ సంస్థను నిర్మించి ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రభుత్వాలను నిలదీస్తూ ప్రజల కొరకు ఏ విధమైనటువంటి సేవలు చేస్తున్నానో ప్రజలంతా గమనిస్తున్నారని గుర్తు చేశారు.ప్రజలను మభ్యపెట్టి ప్రజలను మోసగించి ప్రజలను నయవంచనకు గురి చేస్తున్న ప్రతి సందర్భంలో నాలాంటి యువకులు రాజకీయాల్లో అడుగుపెట్టి ప్రజలకు అండగా నిలవాలని బలంగా విశ్వసిస్తానన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో రిజర్వుడు స్థానాల్లో ప్రజల బతుకులు ఎంత అధ్వానంగా తయారయ్యాయో ఇప్పటి స్థితిగతులను చూస్తే స్పష్టంగా తెలిసిపోతుందన్నారు.రాజకీయ నాయకులు ప్రజలకు సేవ చేయాలనే దూరదృష్టి కన్నా వీలైనన్ని ఎక్కువ ఆస్తులు సంపాదించుకోవాలని అందులో భాగంగానే దుర్మార్గమైన, దిక్కుమాలిన వ్యాపారాలన్నీ చేస్తున్నారని దానివల్ల ప్రజలు రాజకీయ నాయకులను గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద ఎత్తున చిదరించుకుంటూనే ఉంటున్నారని మొహమాటం లేకుండాగుర్తు చేశారు . షెడ్యూల్ కులాలకు చెందిన ఒక్క రాజకీయ నాయకుడు కూడా ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేక పోతున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ మాలాంటి యువకులను ప్రోత్సహించాలని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ నేతలు అందరూ సామాన్య స్థాయి నుండి పైకి వచ్చిన వారేనని అలాంటిది ప్రజలకు విశ్వాస భారంతో పనిచేయాలనుకునే నాలాంటి యువతకు స్వచ్ఛందంగా అవకాశాలు కల్పిస్తూ రాజకీయ పార్టీలు నిజాయితీని చాటుకోవాలని కోరారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్వార్థపూరితమైన రాజకీయాలు,కక్ష సాధింపులతో కూడిన రాజకీయాలు,గ్రూపు రాజకీయాలు,దినదినం పెరిగిపోతూనే ఉన్నాయని ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన ప్రజల బతుకులు బాగుపడకపోవడం బాధాకరంగా ఉందని గుర్తు చేశారు.ఒకరిద్దరు నాయకులు ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నప్పటికిని మిగతా నాయకులు ప్రజల పక్షాన నిలబడకపోవడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు యువ నాయకుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారని గుర్తు చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవంతో పాటు కామారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రస్తుత ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం కలదని వీటితోపాటు వారణాసిలో ప్రధానమంత్రి మోడీపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానని ఇదంతా కేవలం నేను నిర్మించుకున్న జై భీమ్ సంస్థ ద్వారా టీవీ పత్రిక సేవలను ఉపయోగిస్తూ ప్రజలను రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా సన్మార్గంలో ఓట్లు వేసే విధంగా అయత్త పరచడం కోసమే ముందుకు వచ్చానని తెలిపారు.దానితోపాటుగా ప్రస్తుత రాజకీయాల్లో పైసా ప్రభావం విపరీతంగా పెరిగిపోయిందని ఓట్లు వేసే ప్రజలు రాజకీయ నాయకుల ప్రలోభాలకు లోనవుతున్నారనేది రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఉన్నతమైన ప్రచారంలో ఉంటుండగా వాటిని నిర్మూలించబడే విధంగా ప్రజలపై ప్రభావం చూపించడం కొరకు జర్నలిస్టు బాధ్యతను ఎడిటర్ స్థానంలో ఉంటూ కొనసాగించానని దానివల్ల కొంత శాతమైన ప్రజలకు స్వచ్ఛమైన రాజకీయాల ప్రభావాన్ని చూపించగలిగానని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికలలో ,వార్డు మెంబర్ ఎన్నికలలో నా కుటుంబ సభ్యులతో పాటు నా బంధువులను నాకు అనుకూలమైన వ్యక్తులను పోటీలో నిలిపి రాజకీయ పార్టీలకు అతీతంగా దగ్గరుండి గెలిపించానని గుర్తుకు చేశారు.18 సంవత్సరాలుగా తన జర్నలిజం వృత్తిలో నిబద్ధతతో కలిగిన నిజాయితీతో కలిగిన విశ్వాసంతో కలిగిన ఆత్మగౌరవంతో కలిగిన పాత్రను పోషిస్తున్నానని ఎక్కడ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజల పక్షాన నిలబడుతున్నానని ప్రభుత్వాల ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చబడే విషయాల్లో నేరుగా అధికారులతో పేద ప్రజలకు సహాయం అందించబడే విధంగా తోడ్పాటు అందిస్తున్నానని గుర్తు చేశారు.నేను కొనసాగిస్తున్న జర్నలిజంలోని నిజాయితీగల పాత్రను చూసి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సైతం నా భుజాన్ని తట్టి ధైర్యాన్ని ఇస్తున్నారని అవే నాకు కొండంత బలాన్ని ధైర్యాన్నిచ్చే గొప్ప అనుభూతులని భావిస్తానన్నారు.మీడియా పరంగా నేను కనబరుస్తున్న నిజాయితీని బట్టి ప్రజాసేవ చేయలేని దద్దమ్మలంతా నన్ను నా సంస్థను నా కింద పని చేసే జై భీమ్ ప్రతినిధులను టార్గెట్ చేసుకొని వాళ్ళ అక్కసును వెళ్ళగట్టడమే కాకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వాళ్లకు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.కొంతమంది పైస సంపాదన కోసం ఎంతలా దిగజారుతున్నారో మా దగ్గర పూర్తి సమాచారం ఉందని సమయం వచ్చినప్పుడు మమ్మల్ని అణిచివేయాలని చూసే ఒక్కొక్కటి బండారం బయటపెడతామని హెచ్చరించారు.దమ్ముంటే నిజాయితీగా ఒక నెల రోజులపాటు జర్నలిజం వృత్తిని కనపరిచి మీ విశ్వాసాన్ని ప్రజలకు చూపించండి అంటూ రాజకీయ నాయకులకు సవాల్ విసిరారు.రాజకీయంగా పదవులు అనుభవించినంత మాత్రాన ఎవరూ గొప్పోళ్ళైపోలేరని తెలిపారు.ప్రతి ఒక్కరూ సంవత్సరాల పైబడి రాజకీయ అనుభవం ఉందని తెలుపుకుంటున్నప్పుడు వరంగల్ జిల్లా ప్రాంతం ఇంతలా ఎందుకు వెనుక పడుతుందని సూటిగా నిలదీశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ లేని భూకబ్జాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరుగుతున్నాయంటే దానికి కారకులు దానికి బాధ్యులు రాజకీయ నాయకులు కారా అంటూ సూటిగా నిలదీశారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి రాజకీయ నాయకుని దగ్గర కరుడుగట్టిన భూకబ్జాదారులు ఉన్నారని వాళ్లంతా పార్టీలు మారినవాళ్లేనని ప్రస్తుతం వాళ్లే అన్ని పోలీస్ స్టేషన్లలో సామాన్యులను వేధిస్తూ కేసులు పెట్టిస్తూ భయంకరమైన భూ కబ్జాలకు పాల్పడుతూ రాజకీయ పలుకుబడిన ఉపయోగించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాను శాసిస్తున్నారని ఇలాంటి దుర్మార్గ పనుల వల్ల ప్రస్తుతం వరంగల్ జిల్లా 10 సంవత్సరాల కాలం పాటు వెనుకకు నెట్టివేయబడిందని తీవ్రంగా విమర్శించారు.ప్రజా నాయకుల నీతి నిబద్ధతలు వాళ్ల చుట్టూ తిరిగే వ్యక్తులను బట్టె సమాజంగాని, ప్రజలు గాని అర్థం చేసుకుంటున్నారని అలాంటిది ఒక్క రాజకీయ నాయకుడు నిజాయితీపరులతో కార్యక్రమాలు నిర్వహిస్తలేరని స్పష్టంగా తేలిపోతుందన్నారు.భూ కబ్జాల పరంపర లేకపోతే రాజకీయ నాయకులకు అన్నం ముద్ద కూడా దిగడం లేదంటూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.ప్రభుత్వం సేవ చేయడానికి ప్రజలకు రక్షణ కల్పించడానికి ఉంటుండగా ప్రతిపక్షం ప్రజల తరపున పోరాడడానికి ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రభుత్వాలను నిలదీయడానికి ఉంటుండగా ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ నాయకులు మాత్రం వాటినే మాత్రం పట్టించుకోకుండా కేవలం ఆస్తుల సంపాదనకే మొగ్గు చూపుతున్నారని ప్రజలందరూ గుర్రుగా ఉన్నారన్నారు.ఇదంతా గమనిస్తున్న నేను రాజకీయాల్లోనికి వచ్చి ప్రజల తరపున నిలబడాలని ప్రజలకు సేవ చేయాలని పాత్రికేయ వృత్తితో పాటు రాజకీయ పదవితో ప్రజలకు మరింత నిబద్ధత కలిగిన సేవలను అందించాలని విశ్వసిస్తున్నానన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2007,2008 సంవత్సరంలో నేను జర్నలిస్టుగా పాత్రికేయ వృత్తిని మొదలు పెట్టినప్పటి నుండి నా సహచర జర్నలిస్టు మిత్రులు నా సీనియర్ జర్నలిస్టు సోదరులు నాకు వెన్నుదండుగా ఉండి మారుమూల గ్రామంలో షెడ్యూల్ కులాల కుటుంబంలో జన్మించిన మధ్యతరగతి కుటుంబీకుడనైన నన్ను గర్వంగా తలెత్తుకొని తిరగ్గలిగే జై భీమ్ సంస్థల చైర్మన్ స్థాయికి చేరుకునేలా ఆదరభిమానాలు కనపరిచారని వాళ్ళందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు అలాగే వాళ్లకు ఏ సందర్భంలోనైనా అందుబాటులో ఉంటూ వాళ్ల రుణం తీర్చుకుంటానని గుర్తు చేశారు.అన్నింటికన్నా ప్రధానంగా చిన్న స్థాయి నుండి ఎదిగిన నేను పెద్ద స్థాయి పత్రికలను పెద్ద స్థాయి టీవీలను తట్టుకొని హైదరాబాద్ లాంటి పెద్ద సిటీలో నడి సెంటర్లో జై భీమ్ టీవీ పత్రికను స్థాపించుకొని 10 సంవత్సరాలుగా నిలదొక్కుకోగలిగాను అంటే దానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయంతో పాటు తన తల్లిదండ్రుల దీవెనలు ఆశీర్వాదాలు మెండుగా ఉన్నందునే ఇవన్నీ సాధ్యమైనవని గుర్తు చేశారు.నా సంస్థ ద్వారా ఇరు రాష్ట్రాలవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారుగా 400 మందికి జర్నలిజం ఉపాధిని కల్పించాలని ఒక షెడ్యూల్ కులానికి చెందిన ఎడిటర్ గా ఎంతో గర్వంగా చెప్పుకోగలనన్నారు.ఎంతో కష్టపడి ఎదుగుతున్న నన్ను కొన్ని సందర్భాల్లో మతోన్మాద శక్తులు కొన్ని సందర్భాల్లో అగ్రవర్ణాల శక్తులు కొన్ని సందర్భాల్లో రాజకీయ శక్తులు కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాల శక్తులు కొన్ని సందర్భాల్లో భూకబ్జాదారులు మరికొన్ని సందర్భాల్లో మా నిజాయితీ వార్తలు చూసి గిట్టని అసాంఘిక శక్తులు మహిళలను వేధించే కీచకులు క్రైస్తవ సమాజాన్ని ఇబ్బందులకు గురి చేసే అబద్ధపు అల్లరి మూకలు ఎన్నో సందర్భాల్లో నన్ను నా సిబ్బందిని పలు రకాల వేధింపులకు గురి చేయాలని ప్రయత్నిస్తున్నప్పటికీ మా నీతి నిజాయితీ నిబద్ధతే అలాంటి దుర్మార్గపు ఆలోచనలు కలిగిన వ్యక్తులకు సమాధానం చెబుతుందని గుర్తు చేశారు.మాలాంటి వాళ్లను ఎంతలా అణచివేస్తే అంతలా ఎదిగి చూపిస్తామని దానికి నిదర్శనమే హైదరాబాద్ నడి సెంటర్లో జై భీమ్ సంస్థను ఏర్పాటు చేసుకొని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుతున్నామని గుర్తుచేస్తూ నా వ్యక్తిత్వం నా క్రమశిక్షణ నా నిబద్ధత సేవాపరమైన నా దృక్పథాన్ని గమనించి పసిగట్టి తోడ్పాటు అందించగల ఏ రాజకీయ పార్టీయైనా నాకు అవకాశం కల్పించి రాజకీయాల్లో చోటు కల్పిస్తే ప్రజా సేవ కోసం తప్పకుండా ముందుకు వస్తానని గుర్తు చేశారు.జై భీమ్ సంస్థ అనేది ఆత్మగౌరవంతో బ్రతుకుతుందని మాకు పడని కొంతమంది చిల్లర వెధవలు దానిని అపనిందల పాలు చేయడానికి అపహస్యం చేయడానికి అబద్ధాలతో కూడిన ప్రచారాలను చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని అలాంటి వాళ్లను తీవ్రంగా హెచ్చరిస్తున్నానంటూ గుర్తు చేశారు.నిజం నిప్పులాంటిదని జై భీమ్ సంస్థ పై ఎలాంటి నిందలు వేయాలన్న నిజం బయటపడ్డ రోజు మాడి మసైపోతారు,జైల్లో మగ్గి చిప్పకూడు తింటారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని ఇలాంటి చిల్లర కూతలు పోరంబోకు ప్రచారాలు కుట్రపూరితంగా వ్యవహరించే రాజకీయ నాయకుల బాగోతాలు మా ఆత్మ గౌరవాలను ఏమాత్రం శంకించలేవని ఎన్ని నిందలు వచ్చినా ఎన్ని అవమానాలు వచ్చినా మా ఆత్మవిశ్వాసం వాటిని తట్టుకొని పై స్థాయికి ఎదగగలమని చెబుతామే తప్ప ఎక్కడ తొలాగ్గే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.దేశంలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తూనే తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా క్రైస్తవ సమాజానికి అండగా నిలుస్తూ పడరాని పాట్లు పడుతూ ఎన్నో శ్రమలను ఎదుర్కొంటున్న ఏకైక మీడియా సంస్థ ఏదైనా ఉంది అంటే మొట్టమొదట జై భీమ్ మాత్రమేనని ఎంతో గర్వంగా చెప్పగలనన్నారు.దాంతో పాటుగా క్రైస్తవుల హక్కులను కాపాడడానికి క్రైస్తవులపై జరుగుతున్న దాడులపై నిరంతరంగా నిర్విరామం లేకుండా పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా ఎంతో ఉన్నతమైన స్థితిలో క్రైస్తవ సంఘాలు ఉన్నప్పటికిని వాళ్ల నుండి ఏమీ ఆశించకుండా దైవభక్తి కలిగిన విశ్వాసంతో అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నామని అది కేవలం క్రైస్తవ సమాజాన్ని కాపాడుకోవడం కోసం చేసే పోరాటంలో భాగమేనన్నారు.దేశవ్యాప్తంగా మహిళలపై పెరిగిపోతున్న హత్యాకాండలపై తెలుగు రాష్ట్రాలలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై నిరంతర పోరాటాలు చేస్తూనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల పట్ల కఠినమైన పోరాటాలు చేస్తుండగా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆత్మహత్యకు గురైన శ్రీవిద్యకు తప్పకుండా న్యాయం జరగాల్సిందేనని కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులు విచారణలో భాగంగా నిర్లక్ష్యం గానీ తప్పుదారిని గాని ప్రదర్శించినట్లయితే నేనే స్వయంగా జై భీమ్ సంస్థ లెటర్ ఐడి పై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాస్తూ రాష్ట్రస్థాయి విచారణను కొనసాగించేందుకు వెనకాడబోనని హెచ్చరించారు.శ్రీవిద్య విషయంలో రోజుకో రకమైన అపోహలు రోజుకో రకమైన అబద్ధాలు రోజుకొరకమైన కాలయాపనలు రోజుకో రకమైన కుట్రలు వెలుగులోనికి వస్తున్నాయని వాటన్నిటిని జై భీమ్ సంస్థ యజమానిగా జాగ్రత్తగా పసిగడుతున్నానని అధికార యంత్రాంగం మరిచిపోవద్దన్నారు.శ్రీవిద్యకు జరిగిన అన్యాయం తన కుటుంబానికి జరిగిన కన్నీటి బాధ మరెలాంటి విద్యార్థినికి జరగకూడదని స్పష్టంగా తెలిపారు.రాజకీయ నాయకుల్లో ప్రభుత్వ ఉన్నత అధికారుల్లో వ్యక్తిగత స్వార్థం పెరిగిపోతుందని దానివల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు ఎంతో వెనకబడిపోతున్నాయని వెల్లడించారు.ఈ ప్రత్యేక సందర్భంలో ప్రజాసేవ కోసం నిబద్ధత కలిగిన రాజకీయ నాయకులు కరువైపోతున్నారని గుర్తు చేశారు. ప్రజలు కట్టబెట్టిన పదవులతో ఆనందాల్లో మునిగి తేలుతున్న రాజకీయ నాయకులు ప్రజాసేవను క్షేత్రస్థాయిలో విస్మరిస్తుండడం దానివల్ల పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నారని గుర్తు చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని రాజకీయ నాయకుల వేధింపులతో ప్రజల హక్కులు కాలరాయపడుతున్నాయని హెచ్చరించారు.20 సంవత్సరాలుగా వరంగల్ రాజకీయాల ప్రభావం వల్ల పెద్దగా అభివృద్ధి జరగడంలేదని అందువల్ల నాతోపాటు బాధ్యత కలిగిన యువత రాజకీయాల్లోనికి రావాలని పిలుపునిచ్చారు.ముడి వరంగల్ జిల్లా లాంటి తెలంగాణ రెండవ రాజధానిని అభివృద్ధి పరచుకోవాలంటే యువత వల్ల మాత్రమే సాధ్యమవుతుందని తన ప్రత్యక్ష రాజకీయంపై ఉన్నతమైన విశ్వాసాన్ని ప్రకటించారు.



# ధురంధర్-2 సినిమాపై అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ధురంధర్-2 సినిమా సమాజంలో విభజనను పెంచుతోందని మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ప్రముఖ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన చిత్రం ధురంధర్-2. ఈ చిత్రం వసూళ్లలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. అయితే ఈ చిత్రంపై అసదుద్దీన్ విమర్శలు గుప్పించారు. ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలు, సంభాషణలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని ఆరోపించారు. ఇది ఒక అర్థం లేని సినిమా అని ధ్వజమెత్తారు. ఇలాంటి సిని మాల ద్వారా ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం లేదా దేశభక్తి పేరుతో విద్వేషాన్ని వ్యాప్తి చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇలాంటి చిత్రాలు యువతపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సినిమాలు చూసేందుకు ఎవరి దగ్గర అంత సమయం లేదని అన్నారు.

# కేయూలో ముగిసిన ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంప్





**ప్రత్యేక ఆకర్షణగా నిలిచే క్లీన్ అండ్ గ్రీన్ సేవా కార్యక్రమాలు చేసిన విద్యార్థులు.**
**విద్యార్థులను అభినందించిన కేయూ అధికారులు.**
**చివరి రోజులో ప్రత్యేకత వంటావార్పు కార్యక్రమం.**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల, 5 ఇయర్ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) జాతీయ సేవా పదకం వాలంటీర్ లు విశ్వవిద్యాలయం కాంపస్ లో, గుండ్ల సింగారం గ్రామం లో, పలివేల్పుల గ్రామంలో సేవా కార్యక్రమ లు నిర్వహించారు, అందులో భాగంగా విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణ పరిసరాలలో క్లీన్ అండ్ గ్రీన్ చేపెట్టారు,7 రోజుల క్యాంపు నేటి తో ముగింపు అయినట్టు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ వెల్లడించారు. రసాయన శాస్త్ర విభాగం లో 5 ఇయర్ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ లో జాతీయ సేవా పథకం వాలంటీర్ లు వివిధ సామాజిక అంశాల తో తయారు చేసిన పోస్టర్ లను ఆవిష్కరించారు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. మమత వారిని అబినందించారు. వ్యాయమ కలశాల జాతీయ సేవా పథకం వాలంటీర్ ల వారం రోజుల శిక్షణ శిబిరం ముగింపు - 6 వ రోజుకు చేరుకున్న వ్యాయమ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్ లు - గత 6 రోజూలుగా శ్రమదాన శిబిరం నడుపుతున్నారు అని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కుమార్ తెలియ జేయడం జరిగింది. యిట్టి వారము రోజుల క్యాంపు ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ప్రారంభించడం జరిగింది అని, 5 వ రోజు బీమ్ పల్లి గ్రామంలో శ్రీరామ నవమి కళ్యాణ వేడుకల సందర్భంగా గ్రామ ప్రజలకు సేవలు అందించడం జరిగింది పరిపాలన భవనం ముందు భాగములో పిచ్చి చెట్లను గడ్డి ని తొలగించి ఊడ్చడము జరిగింది చెత్త చెదారం లేకుండా చేయడం జరిగిందని ప్రోగ్రాం ఆఫీసర్ కుమార్ తెలిపారు. వారము రోజులో క్యాంపు కు 25 మంది అమ్మాయిలు 25 మంది అబ్బాయిలు పాల్గొన్నారు. కలశాల జాతీయ సేవా పథకం వాలంటీర్ ల వారం రోజుల శిక్షణ శిబిరం ముగింపు - కొనసాగుతున్న ఏడు రోజుల ఎన్ఎస్సెస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరో రోజు కార్యక్రమాలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. కే.యూ. ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్సెస్ వాలంటీర్లు గుండ్లసింగారం గ్రామంలో నిర్వహించిన "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. చెత్త, వ్యర్థాలను తొలగిస్తూ గ్రామంలో పరిశుభ్రతను నెలకొల్పడంతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు సాంప్రదాయ "వంటా వర్పు" కార్యక్రమంలో పాల్గొని సామూహిక భావన, ఐక్యతను ప్రోత్సహించారు. కార్యక్రమానికి ఎన్ఎస్సెస్ సమన్వయకర్త ప్రొఫ్. ఈ. నారాయణ, డా. చి. రాధిక, డా. వి. మహేందర్, డా. ఆసిం ఇక్బాల్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫ్. ఎన్. రమణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎ. నీతాజీ, ఎన్ఎస్సెస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎం. సౌజన్య, డా. డి. సైలజ హాజరై వాలంటీర్ల సేవాభావాన్ని ప్రశంసించారు. అదేవిధంగా, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆటలు, నృత్య ప్రదర్శనలతో శిబిర వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ఆరో రోజు కార్యక్రమాలు విద్యార్థుల్లో జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు వారి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడ్డాయి. ప్రతి శనివారం నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయ "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ పోస్టర్లు, పిచ్చి మొక్కలు, చెత్త,ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నారని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా ప్రతి శనివారం కొనసాగిస్తూ, అన్ని విభాగాలు, కార్యాలయాలు మరియు విద్యార్థులు సమిష్టిగా పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రత్యేక వైద్య శిబిరాలు

**ప్రజలు వినియోగించుకోవాలి**
**డిఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య**

**హన్మకొండ, 28 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా హనుమకొండ జిల్లాలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాలలో అందిస్తున్న నిపుణుల వైద్య సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు సూచించారు. న్యూ శాయంపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన మెగా మెడికల్ హెల్త్ క్యాంపును 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, వైద్యులు సూచించిన విధంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి పాల్గొని సిబ్బందికి మార్గనిర్దేశం చేయడంతో పాటు పేషెంట్ల ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ఈ శిబిరంలో 101 మందికి వైద్య సేవలు అందించగా, 5 మందికి పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా పోచమ్మకుంట పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ప్రారంభించారు. ఇప్పటివరకు జిల్లాలో 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఈ శిబిరాలు నిర్వహించామని, రాబోయే రోజుల్లో సోమిడి, వడ్డేపల్లి, గోపాలపూర్ ప్రాంతాల్లో కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో స్త్రీరోగ, జనరల్, ఎముకల, పిల్లల, దంత వైద్య నిపుణులు సేవలు అందిస్తున్నారని చెప్పారు. పోచమ్మకుంట శిబిరంలో 145 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 8 మందికి పాప్ స్మియర్, 24 మందికి ల్యాబ్ పరీక్షలు చేశారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంజీఎం, జీఎంహెచ్, సీకేఎం ఆసుపత్రుల వైద్యులు, స్థానిక వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ఘన ఆహ్వానాలు

**సమతా దివస్‌కు సన్నాహాలు ప్రారంభం**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

లాలాపేటలో మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 5న శాంతినగర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున "సమతా దివస్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముత్యాల గీతాదయాకర్, కుమార్ షా శనివారం పలువురు ప్రముఖులను కలిసి ఆహ్వానాలు అందజేశారు. ముఖ్యంగా క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఫిరోజాఖాన్‌ను కలిసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తార్నాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరుధ్‌తో పాటు కరుణాకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం లక్ష్యంగా ఈ సమతా దివస్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# వరంగల్ పోలీస్ రేంజ్ కార్యాలయ నూతన భవనంను ప్రారంభించిన సీపీ

**(వరంగల్ జై భీమ్ న్యూస్)**





నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీస్ రేంజ్ పరిపాలన కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో ఏర్పాటు చేసిన నూతన వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో వరంగల్ రెంజ్ పోలీస్ అధికారులకు సంబందించిన శాఖ పరమైన పరిపాలన కార్యకలాపాలు ఈ భవనం నుండి కొనసాగనున్నాయి.ఈ నూతన కార్యాలయంను ప్రారంభించిన సీపీ కార్యాలయంలో సదుపాయాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారుల శాఖపరమైన సమస్యలపై రెంజ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, పరిపాలన పనితీరులో పారదర్శకంగా, బాధ్యతాయుతమైన పని తీరు ఉండాలని ఖవరంగల్ సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు దార కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, రేంజ్ కార్యాలయం సూపరింటెండెంట్ యుగేందర్, ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహా రావు, సురేంద్రతో పాటు ఆర్. ఐలు, ఇన్స్ పెక్టర్లు ఇతర రెంజ్ కార్యాలయ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీస్ రేంజ్ పరిపాలన కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో ఏర్పాటు చేసిన నూతన వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో వరంగల్ రెంజ్ పోలీస్ అధికారులకు సంబందించిన శాఖ పరమైన పరిపాలన కార్యకలాపాలు ఈ భవనం నుండి కొనసాగనున్నాయి. ఈ నూతన కార్యాలయంను ప్రారంభించిన సీపీ కార్యాలయంలో సదుపాయాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారుల శాఖపరమైన సమస్యలపై రెంజ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, పరిపాలన పనితీరులో పారదర్శకంగా, బాధ్యతాయుతమైన పని తీరు ఉండాలని వరంగల్ సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు దార కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, రేంజ్ కార్యాలయం సూపరింటెండెంట్ యుగేందర్, ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహా రావు, సురేంద్రతో పాటు ఆర్. ఐలు, ఇన్స్ పెక్టర్లు ఇతర రెంజ్ కార్యాలయ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూసీ ఒడ్డున భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు?: కేటీఆర్ నిలదీత

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మూసీ ఒడ్డున ఉన్న ఇళ్లు చట్టవిరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షలాది ఇళ్లను కూల్చివేయడానికి, దాదాపు 3 వేల ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి కుంభకోణాలు, అవినీతి గురించి ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నిస్తే ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణిలో మాట్లాడారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి బెదిరింపులు అలవాటుగా మారాయని, కానీ ఆయన బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయడానికి ఖజానాలో ఒక్క రూపాయి లేదని చెబుతున్న ముఖ్యమంత్రి, మూసీ ప్రాజెక్టు కోసం మాత్రం లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం విడ్డూరమని అన్నారు. మూసీ ప్రాజెక్టు పేరుతో అక్రమాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీ అవినీతిని ప్రశ్నిస్తే, శివతాండవం చేస్తానని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరమని అన్నారు. ముఖ్యమంత్రి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# విద్యార్థుల కోసం కొత్త అడుగు

**జులైవాడలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం**




**హన్మకొండ, 28 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ మండలంలోని జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ మరియు ఆర్వో నీటి ప్లాంట్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. యూత్ ఫర్ సేవా సంస్థతో పాటు అమెరికన్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫిక్ (ఏటి అండ్ టి) కార్పొరేట్ సంస్థ సహకారంతో ఈ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏటి అండ్ టి సంస్థ హెడ్ రాఘవ, కంప్యూటర్ ల్యాబ్ మరియు ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడారి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాఘవ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన పెంచడంలో కంప్యూటర్ ల్యాబ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామగ్రి, పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యున్నతికి సహకరించిన ఏటి అండ్ టి సంస్థకు, యూత్ ఫర్ సేవా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా సలహాదారులు ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ రమ, యూత్ ఫర్ సేవా హనుమకొండ ప్రతినిధి రాజ్ కుమార్, ఏటి అండ్ టి సంస్థ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర భూ రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్ జిల్లా/వర్ధన్నపేట, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీ సర్వే (నక్ష) కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని భవానీకుంట తండాలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి, సర్వే పనులను స్వయంగా పరిశీలించారు. వివిధ శాఖల అధికారులు, సర్వే బృందాల సమక్షంలో పంట పొలాల్లో జరుగుతున్న భూముల కొలతలు, హద్దులు, రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నక్ష సర్వేలో భాగంగా జియో కోఆర్డినేట్లు, డ్రోన్ సర్వే, మ్యాపింగ్ సాంకేతికతలను వినియోగించి భూముల హద్దులను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఈ సర్వే కొనసాగుతోందని పేర్కొన్నారు. సర్వేలో పాల్గొనే అధికారులు, సిబ్బంది భూముల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సర్వే పురోగతిపై చర్చించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 10,240 ఎకరాల వ్యవసాయ భూమిలో 6,379 ఎకరాలకు రీ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మొత్తం 4,652 ఇండ్లకు గాను సర్వే పూర్తయిందని పేర్కొన్నారు. 158 బ్లాకుల్లో 102 బ్లాకుల్లో సర్వే పూర్తయినట్లు వెల్లడించారు. మిగిలిన ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, భూముల కొలతల శాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో సుమ, తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు అక్కినపల్లి రమేష్ పరామర్శించిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న

**గోవిందరావుపేట మార్చి 28 జైభీమ్ న్యూస్**



ములుగు జిల్లా,గోవిందరావుపేట బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్ అప్పండెక్స్ ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న భూక్య జంపన్న రమేష్ ఇంటికెళ్లి పరామర్శించారు. రమేష్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జంపన్నతో పాటు గోవిందరావుపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ యువ నాయకులు కళ్యాణ్ గణేష్ వంశి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు

**హనుమకొండ జై భీమ్ న్యూస్**






బీజేపీ.కి చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార, లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారనీ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. బీజేపీ.కి చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార, లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని, ఈ ఆరోపణలపై రాజకీయ రక్షణ కింద ఆయా నేతలకు బీజేపీ రక్షణ కల్పిస్తోందని ఎరాబెల్లి స్వర్ణ ఆరోపించారు. మహిళలు అంటే గౌరవం లేని పార్టీ బిజేపి.దేశంలో నేతలకు మహిళలకు గౌరవం లేకుండా పోతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మహిళకు గౌరవం ఇవ్వాలని అంటారు. మహిళల సంరక్షణ గురించి మాట్లడుతారు.దేశంలో మహిళల మీద జరుగుతున్నా దాష్టీకాల మీద మాత్రం పెదవి విప్పరు. మహిళా మంత్రులు మౌనంగా ఉంటారు, కేంద్రం సహా బిజేపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కొందరు మంత్రుల వ్యవహారం ఆందోళన కలిగిస్తుంది.బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ప్రరంభించినప్పుడ్డు వంద కోట్లకు పైగా హోర్డింగ్ల ప్రకటన ఖర్చు చేసారు. బిడ్డలకు కష్టం వచ్చినప్పుడు మాత్రం ఎవరు పట్టించుకోరు.గోవాలో బీజేపీ కౌన్సిలర్ కొడుకు చిన్నపాటి బాలికలను అత్యాచారానికి గురి చేసిన కేసు, మహారాష్ట్రలో 58 మంది మహిళలను అత్యాచారానికి గురి చేసిన అశోక్ ఖరత్ కేసు, ఉత్తరాఖండ్ అంకితా భండారీ హత్య కేసు, ఉన్నావ్ అత్యాచార కేసు, హిమాచల్ ప్రదేశ్‌లో ఒక ఎమ్మెల్యే మైనర్‌తో అత్యాచారానికి పాల్పడిన కేసు, హర్యానా మహిళా కోచ్‌ను వేధింపులకు గురి చేసిన సంధీప్ సింగ్ కేసు వంటి ఉదాహరణలు ఇస్తూ, ఈ కేసుల్లో బీజేపీ రాజకీయ రక్షణ కల్పిస్తోంది.గుర్మీత్ రామ్ రహీమ్‌కు పరోల్ మంజూరు చేయడం, బిల్కీస్ బానో కేసులో దోషులకు క్షమాబిక్ష ఇవ్వడం వంటి ఎన్నో కేసులు ఉన్నాయి. జేడీ (ఎస్ ) మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణాపై ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారంలో అతనికి మద్దతు ఇచ్చారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ, దోషి జెఫ్రీ ఎప్‌స్టీన్ మధ్య ఉన్న సంబంధాలు ఈ విషయంపై పార్లమెంటులో చర్చ జరగకపోవడం విచారంకరం. ప్రధానితో సంబంధం ఉన్న మహిళల గురించి కపిల్ మిశ్రా, సుబ్రమణియన్ స్వామి చేసిన ఆరోపణలు బిజెపి ఎంపి సుబ్రమణ్య స్వామి కొంతమంది మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అక్రమ సంబంధం వల్లనే ఎంపిలుగా, మంత్రులుగా ఎదిగారని ఆరోపించారు. బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి మహిళల గురించి సీరియస్ ఆరోపణలు చేసినప్పటికీ, ప్రధాని, పాలక పార్టీ, ప్రభుత్వం ఎవరూ స్పందించడం లేదు. "సీనియర్ బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి మహిళా ఎంపీల గురించి చేసిన వ్యాఖ్యలు చాలా సీరియస్. అయినా ఇప్పటివరకు ఆ ఆరోపణలపై ఏ విచారణ జరగలేదు. ప్రభుత్వం, బీజేపీ , మహిళా ఎంపీలు ఇందుకు స్పందించకపోవడం విచిత్రం" ప్రధాని మోదీ నియోజకవర్గం వారణాసిలో గత ఏడాది 1686 మహిళలపై నేరాలు జరిగాయని, ఇది పాలన వైఫల్యానికి నిదర్శనం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మంత్రుల పరిస్థితి రేపిస్తులను వెనుకేసుకురావడ, విద్వేషాలు రెచ్చగొట్టెలా మతపరమైన స్టేట్మెంట్లు ఇవ్వడం బిజెపి లోని కొందరు ప్రజాప్రతినిధులకు పరిపాటిగా మారింది. ఇలాంటి చర్యలు, విధానాలతో అధికారం చేపట్టాలని, ఉన్న అధికారాన్ని కాపడుకోవాలని బిజెపి భావిస్తుంది.లైంగిక నేరాల ఆరోపణలు ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్నా, వారిని రక్షించే ధోరణి బీజేపీ కి ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం వారిని కాపాడుతున్నారని ఎర్రబెల్లి స్వర్ణ ఆరోపించారు. మహిళలు మరియు బాలికలపై పెరుగుతున్న నేరాలు, అలాగే కొన్ని కేసుల్లో నిందితులకు కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం రక్షణ లభిస్తున్నట్లు కనిపిస్తున్న పరిస్థితులపై ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అత్యవసరంగా సర్కులర్ జారీ చేయడం జరిగింది. కేంద్రంలో బిజెపి చేస్తున్న అరాచకాలను చూపిస్తూ జిల్లాలలో ప్రెస్ మీట్ పెట్టాలని, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని జిల్లాలలో ప్రెస్ కాన్ఫరెన్స్ లు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నీలం పద్మ, బంక సరళ, నునావత్ రాధా, రాష్ట్ర జిల్లా మహిళా నాయకులు, మండల మరియు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు రూ.18,000 కనీస వేతనం వెంటనే అమలు చేయాలి

**పోలీసుల దాడులు అంగీకారయోగ్యం కాదు**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న**






**ములుగు : మార్చి 28 జైభీమ్ న్యూస్**

ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఆశా వర్కర్లపై జరిగిన పోలీసుల తోపులాట ఘటనపై బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో స్పష్టంగా ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు రూ.18,000 కనీస వేతనం వెంటనే అమలు చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.అసెంబ్లీ ముట్టడి సందర్భంగా తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లపై పోలీసులు ఓవరాక్షన్ చేసి, అరెస్టుల పేరుతో మహిళలపై దాడి చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనలో పలువురు ఆశా వర్కర్లు గాయపడటం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని జంపన్న స్పష్టం చేశారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు.

# ఆదివాసి కమ్యూనిటి హాల్, గ్రంథాలయ బిల్డింగ్‌కు స్థలం కేటాయించటండి

**తహసీల్దార్ కు వినతిపత్రం అందించిన ఆదివాసీ సంఘం నాయకులు**

**మంగపేట, మార్చి 28 జైభీమ్ న్యూస్**

మంగపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రక్కన ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో సర్వేనెం 20లో 10 గుంటల స్థలం ఆదివాసి కమ్యూనిటి హాల్, గ్రంథాలయ బిల్డింగ్ నిర్మించుటకు కేటాయించాలి అని ఐ రోజు తుడుం దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి పోడెం బాబు,రాష్ట్ర ఆదివాసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు కబ్బాక లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు శనివారం మంగపేట తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి అయ్యోరి యణయ్య, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చాద మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సారయ్య, నాయకులు బాలయ్య, ఆదినారాయణ, నగేశ్, సుధాకర్, లక్ష్మీపతి, మోడెం సత్యం, సతీష్, స్వామి, నరేంద్ర, రాంబాబులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు

**సాదిక్ పాషా కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు**



**గోవిందరావుపేట మార్చి 28: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచన మేరకు గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన అజీజ్ పాషా అన్న సాదిక్ పాషా ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా వారి దినవారాల కార్యక్రమానికి హాజరై సాదిక్ పాషా కుటుంబానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆర్థిక సహాయాన్ని సాధిక్ పాషా కుటుంబానికి అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాదిక్ పాషా కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహా నాయక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు తాటి కృష్ణ భూక్య జంపన్న కొమరం ధనలక్ష్మి వెలిశాల స్వరూప తాటికొండ శ్రీనివాస్ తాడ్వాయి సర్పంచ్ కొట్టం ప్రవళిక గున్ను సిద్ధంశెట్టి లక్ష్మణరావు తుక్కాని శ్రీనివాస్ యలవర్తి శ్రీనివాసరావు అజ్మీర సురేష్ భూక్య మోహన్ రాథోడ్ మాలోత్ గాంధీ లావుడియా వాగ ముువ్వా భాను జన్ను సుధాకర్ జన్న రాంబాబు తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

# భద్రాచలం పాలకమండలి సభ్యునిగ పూజారి సురేందర్ బాబు

**సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు మురుకుంట్ల నరేందర్**

**మంగపేట మార్చి 28: జైభీమ్ న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ప్రచారం కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబుకు భద్రాచలం పాలకమండలి సభ్యునిగా ఎన్నికోవడం చాలా సంతోషకరం. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుంట్ల నరేందర్ ఆధ్వర్యంలో మండల యూత్ నాయకులు ఈ రోజు వారిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసి చాలువతో సన్మానించారు ఉత్తమమైన వ్యక్తికి ఆ రాములోరి ఆశీర్వాదంతో భద్రాచలం పాలకమండలి సభ్యునిగ అవకాశం దొరకడం సంతోషంగా ఉంది ఆ శ్రీరాముడి అశీసులు ఎప్పుడు మీకు ఉంట్టాయి ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు మురుకుంట్ల నరేందర్ యన్ యస్ యు ఐ అధ్యక్షులు బోడ జయరాజు, జిల్లా యూత్ నాయకులు నాగార్జున్, ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి, బూర్గుల సతీష్, గోమాస్ లక్ష్మినారాయణ, జాడి మురళి, గోమాస్ నర్సింహారావు, తదితరులు పాలుగోన్నారు

# అడవుల రక్షణే జీవ రక్షణ

**సుజాత విద్యానికేతన్‌లో అవగాహన సదస్సు ఘనంగా ఎర్త్ అవర్, ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలు**

**హసన్ పర్తి, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రకృతి పరిరక్షణ ప్రతి మనిషి బాధ్యత అని, అడవులు కాపాడితేనే భవిష్యత్ తరాలకు జీవనాధారం నిలుస్తుందని ప్రముఖులు పేర్కొన్నారు. హసన్‌పర్తిలోని సుజాత విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ప్రపంచ అటవీ దినోత్సవం, ఎర్త్ అవర్‌ను పురస్కరించుకుని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్.ఆర్. యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ భార్గవి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రాధిక జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అడవుల సంరక్షణ ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా రూపొందించిన ఫారెస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు తయారు చేసిన పోస్టర్లు, నినాదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డాక్టర్ భార్గవి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావం రోజురోజుకు తీవ్రతరమవుతోందని, అడవుల నరుకుడు, సహజ వనరుల దుర్వినియోగం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, చిన్నచిన్న చర్యలే పెద్ద మార్పులకు దారితీస్తాయని చెప్పారు. డాక్టర్ రాధిక మాట్లాడుతూ, నీరు, విద్యుత్ వంటి సహజ వనరులను ఆదా చేయడం అత్యవసరమని తెలిపారు. రోజువారీ జీవితంలోనే నీటి వృథాను తగ్గించడం, అవసరంలేని సమయంలో విద్యుత్ వినియోగాన్ని నిలిపివేయడం వంటి అలవాట్లు పెంపొందిస్తే పర్యావరణాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావచ్చని వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ, సమాజంలో పర్యావరణ అవగాహన పెంచేందుకు విద్యాసంస్థలు ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాభావాన్ని పెంచుతాయని, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ మరియు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధులు ఇందారం నాగేశ్వరరావు, చిలుపూరి శ్యామ్ సుందర్ శర్మలు మాట్లాడుతూ, వన్యప్రాణుల జీవనానికి అడవులే ప్రధాన ఆధారం అని వివరించారు. అడవుల నాశనం వల్ల అనేక జాతులు అంతరించిపోతున్నాయని, వన్యప్రాణులను కాపాడాలంటే అడవులను సంరక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త శ్రీనివాస్, పాఠశాల కరెస్పాండెంట్ అకుతోట శాంతారామ్, ప్రిన్సిపాల్ లక్ష్మణాచారి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, అనవసర విద్యుత్ వినియోగాన్ని తగ్గించి 'ఎర్త్ అవర్'కు మద్దతు తెలుపుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యత, సంరక్షణ భావం మరింత బలపడినట్లు నిర్వాహకులు తెలిపారు.





# ఏప్రిల్ 6లోపు అప్లై చేయండి

**జర్నలిస్టులకు అక్రెడిటేషన్ గడువు**
**ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక**

**హైద్రాబాద్, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన కీలక వివరాలను వెల్లడించారు. జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుంచి పొందిన సిఫార్సు లేఖతో పాటు అవసరమైన పేపర్ కటింగులు, విద్యార్హత సర్టిఫికెట్లు సమర్పించాలని తెలిపారు. ఇండిపెండెంట్ జర్నలిస్టులు తమ వార్తలు ప్రచురితమైనట్లు సంబంధిత ఎడిటర్ నుంచి ధృవీకరణ లేఖతో పాటు కటింగులు జత చేయాల్సి ఉంటుందని చెప్పారు. అదేవిధంగా, దరఖాస్తుదారులు తాము ఇతర వృత్తులు లేదా పదవుల్లో (సొసైటీ చైర్మన్, డైరెక్టర్, ప్రభుత్వ ఉద్యోగి, న్యాయవాది, సర్పంచ్ మొదలైనవి) కొనసాగడం లేదని సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని అర్హత పత్రాలను జత చేసి హార్డ్ కాపీని సంబంధిత డీపీఆర్ఓ కార్యాలయాలకు సమర్పించడంతో పాటు, పూర్తి చేసిన దరఖాస్తును ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయబడతాయని తెలిపారు. తప్పుడు సమాచారం అందించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ రెండు సార్లు సమావేశమై జీఓ అమలు, విధి విధానాలపై చర్చించిందని తెలిపారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రక్రియ కొనసాగుతోందని, ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను సమీక్షిస్తూ అర్హులైన వారికి కార్డులు జారీ చేసే చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.

# వర్ధన్నపేటలో కాంగ్రెస్ కమిటీల నియామకానికి ఆబ్జర్వర్ల నియామకం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

**హన్మకొండ, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత కమిటీలను రద్దు చేసి, నూతన కమిటీల నియామక ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో మండలాలు, డివిజన్లకు కొత్త కమిటీల ఏర్పాటును పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఆబ్జర్వర్లను నియమించినట్లు ఆయన వెల్లడించారు. మండలాల వారీగా హసన్ పర్తి మండలానికి కురాల మోహన్, జి. శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఐనవోలు మండలానికి కుందూర్ వెంకట్ రెడ్డి, పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, బిల్లా ఉదయ్ రెడ్డి, మదన్ గౌడ్, పి. సారంగపాణి నియమించబడ్డారు. అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) పరిధిలో క్లస్టర్ల వారీగా కూడా ఆబ్జర్వర్లను నియమించారు. డివిజన్లు 44, 45, 46, 64కు జన్ను అనిల్, గడ్డం శివరాం ప్రసాద్; డివిజన్లు 55, 56, 65, 66కు సింగ్ లాల్, మార్నేని రవీందర్ రావు, పిన్నింటి అనిల్ రావు; డివిజన్లు 1, 2కు శంకర్ రెడ్డి, ఋగ్వేద్ రెడ్డి, కె. ప్రభాకర్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. నియమించబడిన ఆబ్జర్వర్లు క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రస్తుత మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లతో చర్చలు జరిపి సమన్వయంతో కమిటీలను ఖరారు చేయాలని సూచించారు. కమిటీ నియామకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు మహిళలకు కనీసం 30 శాతం ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం దృష్ట్యా మండల స్థాయి కమిటీలలో 35 సంవత్సరాల పైబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అలాగే మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులు కనీసం మూడు సంవత్సరాల పాటు పార్టీకి చురుకైన సేవలందించి ఉండాలని, ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మండల, మున్సిపల్, కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులను తప్పనిసరిగా మార్చాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# ఆరోగ్య సంరక్షణకు ఆహార నియమాలు తప్పనిసరి: డాక్టర్ హైదర్



**వరంగల్, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

నేటి వేగవంతమైన జీవన శైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా మారిందని, అందుకు సరైన ఆహార నియమాలు పాటించడం ఎంతో అవసరమని డాక్టర్ హైదర్ అన్నారు. న్యూశాయంపేట జాగీర్ పోచంపల్లి పరిధిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ఐదవ రోజు భాగంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇనుగాల రాధిక ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో హెల్త్ సూపర్‌వైజర్ మరియా థామస్, శ్రీదేవి, వైద్య సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హైదర్ మాట్లాడుతూ, ఆధునిక జీవన విధానంలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, వాటిని నివారించడానికి సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం అనివార్యమని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని పేర్కొంటూ, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వలన భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయని హెచ్చరించారు. యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే శారీరకంగా దృఢంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా సుస్థిరంగా ఉండాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ సరైన సమయంలో ఆహారం తీసుకోవడం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండడం, పౌష్టికాహారాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, శుభ్రత ఆరోగ్యానికి మొదటి మెట్టు అని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడంతో పాటు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రజలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, శుభ్రతపై సందేశాలు పంచారు. ఈ కార్యక్రమంలో జీ.పి.ఎస్ హెచ్.ఎమ్ జి ఉప్పలయ్య, సోని, త్రివేణి, శ్వేత, స్వాతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మార్వో కార్యాలయం సాక్షిగా జిరాక్స్ సెంటర్ల అక్రమ దందా

**ప్రజలను దోచుకుంటున్న అధిక వసూళ్లు...**
**అధికారుల మౌనం పై అనుమానాలు**








**హన్మకొండ జిల్లా / హసన్‌పర్తి, 28 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లాలోని హసన్‌పర్తి మండల కేంద్రం హసన్ పర్తి పరిధిలో ఎమ్మార్వో (తహసీల్దార్) కార్యాలయం సమీపంలో పనిచేస్తున్న జిరాక్స్ సెంటర్లలో అక్రమ వసూళ్లు బహిరంగంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే సాధారణ ప్రజలను లక్ష్యంగా చేసుకుని, ఈ జిరాక్స్ సెంటర్లు అధిక ధరలు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ఒక జిరాక్స్ కాపీకి రూ.2 మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం ఒక్కో కాపీకి రూ.7 నుంచి రూ.30 వరకు వసూలు చేస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆదాయ, కుల, నివాస ధృవపత్రాలు, ప్రభుత్వ పథకాల దరఖాస్తులు వంటి అవసరాలతో వచ్చే ప్రజలు తప్పనిసరిగా ఈ జిరాక్స్ సెంటర్లను ఆశ్రయించాల్సి వస్తుండడంతో, వారి నిర్బల పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఈ అధిక వసూళ్లు కొనసాగుతున్నాయి. ఇంతటితో ఆగకుండా, అప్లికేషన్ ఫారమ్ నింపడం, ప్రింట్లు తీసుకోవడం, స్కానింగ్ చేయడం వంటి సేవల పేరుతో కూడా అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. చిన్న పనికే పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తుండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ అక్రమ దందా ఎమ్మార్వో కార్యాలయం ఎదుటే జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. జిరాక్స్ సెంటర్ల నుంచి కొంతమంది అధికారులకు ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే అధికారులు కళ్లెదుటే జరుగుతున్న ఈ దోపిడీపై నిశ్శబ్దంగా ఉన్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇలాంటి అక్రమ వసూళ్లతో ఇబ్బందులు పడుతున్నారని, "పని చేయించుకోవడానికే కాకుండా జిరాక్స్ సెంటర్ల వద్దే ఎక్కువ ఖర్చు అవుతోంది" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు పరిస్థితిని అర్థం చేసుకోలేక, చెప్పినంత మొత్తాన్ని చెల్లించాల్సి వస్తోందని వారు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిరాక్స్ సేవలకు ప్రభుత్వ స్థాయిలో నిర్ణయించిన రేట్లను అమలు చేయించి, ప్రజలపై జరుగుతున్న ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్దే ఇలాంటి అక్రమ దందాలు కొనసాగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చగా మారుతోందని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా? లేక ఈ దందా ఇలాగే కొనసాగుతుందా అన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి - కేసు నమోదు

**మడికొండ, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



హనుమకొండ జిల్లాలోని మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకొని ఓ గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. టేకులగూడెం గ్రామం సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)పై మార్చి 26, 2026 రాత్రి సుమారు 7 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం, గుర్తు తెలియని వాహనం వృద్ధురాలిని ఢీకొని అక్కడి నుండి పరారైంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి వయస్సు సుమారు 60-65 సంవత్సరాల మధ్య ఉండగా, ఆమె భిక్షాటన ద్వారా జీవనం సాగించే అవకాశం ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆమె మానసిక స్థితి సరిగా లేనట్టుగా కూడా అనుమానం వ్యక్తం చేశారు. ఘటన సమయంలో ఆమె నైటీ ధరించి ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మడికొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన వాహనం గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించారు. మృతురాలి గుర్తింపునకు ప్రజల సహకారం కోరుతూ, వివరాలు తెలిసిన వారు క్రింది నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు 8712685009, 8712685248, 8712685123. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు నిందిత వాహనం కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

# భద్రాచలం రామాలయం పాలకమండలి సభ్యునిగా పూజారి సురేందర్

**మంగపేట,మార్చి 28 జైభీమ్ న్యూస్**



మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి సురేందర్ భద్రాచలం పాలకమండలి సభ్యునిగా ఎన్నుకున్నందుకు మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆనందదాయకం నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు శ్రీ సీతారామచంద్ర స్వామి భద్రాచలం దేవస్థానం కమిటీ పాలక మండలి సభ్యులుగా పూజారి సురేందర్, అయిన నన్ను నియమించడం జరిగింది. ఈ నియామకాన్ని చేపట్టిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు సీతక్క ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సహకరించిన నాయకులందరికీ నా యొక్క కృతజ్ఞతలు ధన్యవాదాలు.

# దేవన్నపేటలో మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**విద్యార్థుల్లో జాగ్రత్తలు పెంపొందించాలి - నిపుణుల సూచనలు**




**హసన్‌పర్తి, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని దేవన్నపేట గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్‌లో మానవ మరియు బాలల అక్రమ రవాణా నిర్మూలనతో పాటు బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సమితి ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ నిర్వహించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈసంపల్లి సుదర్శన్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మానవ అక్రమ రవాణా ఒక తీవ్రమైన సమస్యగా మారిందని పేర్కొన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ వివిధ ప్రాంతాల్లో మానవ అవయవాల దోపిడీ కోసం పనిచేస్తున్న ముఠాలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులను లక్ష్యంగా చేసుకుని అపరిచిత వ్యక్తులు చాక్లెట్లు, బిస్కెట్లు, ఫలాలు లేదా ఇతర వస్తువుల ద్వారా మత్తు పదార్థాలు ఇచ్చి మభ్యపెట్టి, అనంతరం వారిని ఇతర ప్రాంతాలకు తరలించి అవయవాల దోపిడీకి గురిచేస్తున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయని తెలిపారు. అలాగే ఉద్యోగాలు, పని అవకాశాల పేరుతో యువతను మోసం చేసి అక్రమ ముఠాలు తమ వలలో పడేస్తున్నాయని హెచ్చరించారు. ఇలాంటి ప్రమాదాల నుంచి రక్షించుకోవాలంటే ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పెద్దలకు లేదా అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఇక బాల్య వివాహాలపై మాట్లాడుతూ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి గారు చట్టపరమైన నిబంధనలను వివరించారు. 18 సంవత్సరాలు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడికి వివాహం జరిపితే అది చట్టవిరుద్ధమని, అలాంటి సందర్భాల్లో కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అందుకే వాటి నివారణలో సమాజం మొత్తం బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ హబ్ స్పెషలిస్ట్ పర్సన్స్ స్వర్ణలత, మానస, సఖి వన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ అనూష, షేర్ ఎన్జీవో మొబిలైజర్ జమున, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెరగడంతో పాటు, తమ భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

# కుటుంబ కలహాలతో కెనాల్‌లో దూకి తల్లి కొడుకు గల్లంతు

**భర్త వేధింపులు తట్టుకోలేక తీవ్ర నిర్ణయం?**
**వర్ధన్నపేట మండలం కాట్రియాల లో విషాద ఘటన**



**మార్చి 28 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)**

వర్ధన్నపేట మండల పరిధిలోని కట్ర్యాల గ్రామంలో కుటుంబ కలహాలు విషాదానికి దారితీశాయి. భర్త వేధింపులు తట్టుకోలేక ఓ యువతి తన రెండేళ్ల కుమారుడితో కలిసి కెనాల్‌లో దూకి గల్లంతైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి చెందిన మేక లింగాలు, రాజమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలలో చిన్న కుమార్తె కళ్యాణి. ఆమెను గణపురం గ్రామానికి చెందిన టీఎస్‌-ఎస్పీ మామునూరు బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న హరీష్‌తో వివాహం జరిపించారు. ఈ దంపతులకు రెండేళ్ల కుమారుడు శ్రేయస్సు ఉన్నాడు. ఇటీవల భర్త వేధింపులు ఎక్కువవడంతో కళ్యాణి తన తల్లిదండ్రుల గ్రామమైన కట్ర్యాలకు వచ్చింది. శనివారం రోజున వ్యవసాయ భూమి సమీపంలో ఉన్న ఎస్ఆర్ఎస్పీ కెనాల్ వైపు కుమారుడిని తీసుకుని వెళ్లిన ఆమె, ఆ తర్వాత కనిపించకుండా పోయింది.గ్రామస్తుడు కట్ట రాజు ఇచ్చిన సమాచారం మేరకు కుటుంబ సభ్యులు కెనాల్ వద్దకు వెళ్లి చూడగా, కళ్యాణి మరియు చిన్నారి చెప్పులు అక్కడ కనిపించాయి. దీంతో అనుమానం వ్యక్తం చేస్తూ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. తల్లి-కొడుకు గల్లంతుపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# ఘనంగా యూత్ పార్లమెంట్ నిర్వహణ

**(కేయూ జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గణిత విభాగంలో యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విభాగాధిపతి డాక్టర్ భారవి శర్మ ప్రారంభించగా, చాకలి ఐలమ్మ మహిళ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అజ్మీరా శంకర్ మరియు జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు పర్యవేక్షణలో మాక్ పార్లమెంటు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ సౌజన్య లోక్ సభ స్పీకర్ గా వ్యవహరించగా, పి మహేందర్ ఫైనాన్స్ మినిస్టర్ గా, ఎల్ సాయికుమార్ ఎక్స్టర్నల్ అఫైర్స్ మినిస్టర్ గా, ఎన్ సురేష్ డిఫెన్స్ మినిస్టర్ గా, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రిగా కే అంకిత లు వ్యవహరించారు. 2025 -26 బడ్జెట్లో విద్యకు కేటాయించిన బడ్జెట్, అమెరికా- ఇజ్రాయిల్ మరియు ఇరాన్ యుద్ధం - భారతదేశ పై దాని ప్రభావం, యువతపై సామాజిక మాధ్యమాలు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రభావం ఎలా ఉంటుంది అనే అంశాల మీద చర్చలు వాదోపవాదాలు జరిగాయి. విద్యార్థులందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం అంతా చాలా ఉల్లాసభరితంగా ఆహ్లాదకరంగా జరిగింది. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులలో పార్లమెంట్లో తీసుకునే నిర్ణయాల గురించి, బిల్లు ల గురించి, చట్టాల గురించి అవగాహన కలిగించడమే కాకుండా రాజ్యాంగ విలువలను స్ఫూర్తిని తెలుసుకొని, యువత యొక్క భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ మాక్ పార్లమెంట్లో బీ. కావ్య, కే. రజిత, జి. మమత , వీ. రోజా, కే .పావని లు ఉత్తమ ప్రదర్శన కనపర్చినందుకు వారికి అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మేరా యువ భారత్ డిపార్ట్మెంట్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల స్టేట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా మాథెమాటిక్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎల్ పి రాజ్ కుమార్, డా. తిరుమల దేవి, డా. కే. సోమయ్యా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళల భద్రత ప్రతి కార్యాలయ బాధ్యత





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**పొక్సో చట్టంపై సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహణ**

**వరంగల్, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక”లో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పొక్సో యాక్ట్ --2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, పనిస్థలాల్లో మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించడం ప్రతి కార్యాలయ బాధ్యత అని స్పష్టం చేశారు. మహిళా ఉద్యోగులు ఎలాంటి భయం లేకుండా తమ విధులను నిర్వర్తించేలా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలపై జరిగే లైంగిక వేధింపులను నిరోధించేందుకు రూపొందించిన పోష్ చట్టం పొక్సో యాక్ట్ --2013) అమలు ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలో తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా “సురక్షితమైన కార్యాలయం -- సౌకర్యవంతమైన పని ప్రదేశం” అనే సందేశంతో రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ద్వారా ఉద్యోగుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధి సుధాకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పొక్సో చట్టంపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యాలయాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపుల నివారణ, ఫిర్యాదు నమోదు విధానం, విచారణ ప్రక్రియ, చట్టపరమైన రక్షణలు వంటి అంశాలను వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (ఐసీసీ) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, సిబ్బంది తక్కువగా ఉన్న సంస్థల్లో లోకల్ కంప్లైంట్స్ కమిటీ (ఎల్.సీ.సీ) ద్వారా ఫిర్యాదులను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడమే కాకుండా విచారణ సమయంలో గోప్యతను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. తప్పు నిర్ధారణ అయిన సందర్భాల్లో సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే బాధిత మహిళలకు అవసరమైన రక్షణ చర్యలు కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొంటూ, జిల్లాలోని అన్ని శాఖల్లో పొక్సో కమిటీలు ఏర్పాటు చేయడం, కార్యాలయాల్లో చట్టానికి సంబంధించిన మార్గదర్శకాలు ప్రదర్శించడం, మహిళా ఉద్యోగులకు తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం, లీగల్ సర్వీసెస్ అథారిటీతో సమన్వయం పెంపొందించడం వంటి చర్యలను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ, లోకల్ బాడీస్) జి. సంధ్యారాణి, వై.వి. గణేష్, డీఎల్ఎస్ఏ అడ్వకేట్ సురేష్ తదితర జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అల్లర్లు..









**రాయపర్తిలో యువత భవిష్యత్తు అంధకారం!**
**అధిక ధర నిబంధనల ఉల్లంఘనలు.**
**గ్రామాల వరకూ సరఫరా...!**
**అధికారుల నిర్లక్ష్యంపై మహిళల ఆగ్రహ జ్వాలలు**

**మార్చి 28 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్/ రాయపర్తి)**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో అక్రమ మద్యం విక్రయాలు విస్తృతంగా సాగుతూ, యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తున్నాయి. అబ్కార్ శాఖ నిబంధనలను పక్కనబెట్టి వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా మారి, అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మద్యం దుకాణాల వద్ద పాటించాల్సిన భౌతిక దూరం నిబంధనలు గానీ, పరిసరాల్లో తినుబండారాల దుకాణాలు ఉండకూడదనే నియమాలు గానీ పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయి. దుకాణాల వెనుక భాగాల్లో కుర్చీలు, బల్లలు ఏర్పాటు చేసి బహిరంగంగా మద్యం సేవించేందుకు అనుమతించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

**అధిక ధరలతో దోపిడీ**

క్వార్టర్ సీసాపై రూ.20, హాఫ్ బాటిల్‌పై రూ.40, ఫుల్ బాటిల్‌పై రూ.80 వరకు అదనంగా వసూలు చేస్తూ ప్రజలను బలవంతంగా మోసం చేస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్దేశిత ధరలను బేఖాతరు చేస్తూ నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**గ్రామాల వరకూ అక్రమ సరఫరా**

మండల కేంద్రానికే పరిమితమవ్వాల్సిన మద్యం, ఆటోల ద్వారా సమీప గ్రామాల వరకూ అక్రమంగా సరఫరా అవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. చదువుకోవాల్సిన యువత సులభంగా మద్యం అందుబాటులో ఉండటంతో బానిసలవుతూ, తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయి.

**మహిళలలో ఉప్పొంగుతున్న ఆగ్రహం**

ఇంటి పోషణ కోసం కష్టపడి సంపాదించిన డబ్బు మద్యం మీద ఖర్చు చేస్తూ కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం వ్యసనం కారణంగా ఆరోగ్య సమస్యలు, కుటుంబ విభేదాలు, మరణాలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “ఒక తల్లి కొడుకుని కోల్పోతుంది... ఒక భార్య భర్తను కోల్పోతుంది... కుటుంబాలు చిద్రమవుతున్నాయి” అంటూ మహిళల కన్నీటి వేదన వినిపిస్తోంది.

**అబ్కార్ అధికారులపై నిర్లక్ష్య ఆరోపణలు**

అబ్కార్ శాఖ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నా, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ మద్యం విక్రయాలు, అధిక ధరలు, గ్రామాల వరకూ సరఫరా వంటి అంశాలు అధికారుల కంటికి కనిపించకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది.

**గ్రామాలలో మద్యం అరికట్టాలి అని ప్రజల డిమాండ్**

అక్రమ మద్యం విక్రయాలను తక్షణమే అరికట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైన్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. యువత భవిష్యత్తును కాపాడాలని, గ్రామాలను మద్యపు ముప్పు నుంచి రక్షించాలని కోరుతున్నారు. రాయపర్తిలో అక్రమ మద్యం దందా రోజురోజుకీ పెరుగుతుండగా... అధికార యంత్రాంగం స్పందించకపోతే పరిస్థితులు మరింత విషమించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. యువత భవిష్యత్తు రక్షణ కోసం ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సామాజిక వర్గాలు గట్టిగా కోరుతున్నాయి.

# విద్యార్థినిగా ఎస్సై అమూల్య అండర్‌కవర్ ఆపరేషన్

### టేకుమట్లలో ఆకతాయిల ఆటకట్టింపు

**టేకుమట్ల, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లలో మహిళల భద్రతపై పోలీసులు తీసుకున్న వినూత్న చర్య అందరి ప్రశంసలను అందుకుంటోంది. స్థానిక పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థినులను వేధిస్తున్న ఆకతాయిలను అరికట్టేందుకు టేకుమట్ల మహిళా ఎస్సై అమూల్య ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వచ్చారు. సాధారణంగా ఖాకీ యూనిఫాం లో విధులు నిర్వర్తించే ఆమె, ఈసారి పూర్తిగా భిన్నంగా ఆలోచించి విద్యార్థినిగా మారారు. ఎరుపు రంగు దుస్తులు ధరించి, చేతిలో పుస్తకాలు పట్టుకుని సాధారణ విద్యార్థినిలా పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఆమెను ఎవరూ గుర్తించకుండా జాగ్రత్తగా అక్కడి పరిస్థితులను గమనించారు. ఈ గోప్య తనిఖీ సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద తిరుగుతున్న ఆకతాయిల ప్రవర్తనను దగ్గరగా పరిశీలించి, వారిపై వెంటనే చర్యలు తీసుకునేలా పోలీసు బృందాన్ని అప్రమత్తం చేశారు. కొంతమంది యువకులను అదుపులోకి తీసుకుని వారిపై కఠిన చర్యలు చేపట్టినట్లు సమాచారం. మహిళల భద్రత విషయంలో రాజీపడబోమన్న సందేశాన్ని ఈ చర్య ద్వారా పోలీసులు స్పష్టంగా తెలియజేశారు. విద్యార్థినులపై వేధింపులు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఎస్సై అమూల్య తీసుకున్న ఈ ధైర్యవంతమైన నిర్ణయంపై స్థానిక ప్రజలు, విద్యార్థులు ప్రశంసలు కురిపిస్తున్నారు. పోలీసుల సేవలు ఎప్పుడూ ప్రజల రక్షణకే అన్న నమ్మకాన్ని ఆమె మరోసారి నిరూపించారు. ఈ ఘటన ఆకతాయిలకు గట్టి హెచ్చరికగా మారడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటి వేధింపులు జరగకుండా నివారించే చర్యగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# జన గణన పటిష్టంగా చేయాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో త్వరలో ప్రారంభం కానున్న జన గణన పై ఫీల్డ్ ట్రైనర్లకు మూడు రోజుల అవగాహన కార్యక్రమం




**హన్మకొండ, 28 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మే నెలలో ప్రారంభం కానున్న జన గణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఫీల్డ్ స్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్లు కీలక పాత్ర పోషించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాలులో జనగణన ఫీల్డ్ ట్రైనర్లకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ట్రైనర్లకు జనగణన నిర్వహణలో పాటించాల్సిన విధానాలు, డేటా సేకరణలో ఖచ్చితత్వం, సమగ్రతపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఫీల్డ్ ట్రైనర్లు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలపై పూర్తి పట్టు సాధించి, తమ పరిధిలోని మండలాలు, వార్డుల్లో పనిచేసే ఎన్యుమరేటర్లకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, సరైన సమాచారాన్ని సేకరించడం ద్వారా జనగణనను విజయవంతం చేయాలని అన్నారు. జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ ప్రణాళికలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అందువల్ల ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ట్రైనర్లను కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ సతీష్, మాస్టర్ ట్రైనర్లు రామ్ దయాకర్ రెడ్డి, రమేష్, ఇతర అధికారులు ఆయా మండలాలకు, గ్రేటర్ వరంగల్ పరిధికి కేటాయించిన జనగణన ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై బండి సంజయ్ స్పందన



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవిత పార్టీపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని... అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాల్లో రాబోయే కొత్త సమీకరణాలకు ఇది సంకేతమని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆయన విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆరే ప్రధాన కారణమని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. "కాళేశ్వరానికి కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకుని మరీ ఆయనే దీనిని డిజైన్ చేశారు" అంటూ ఎద్దేవా చేశారు. ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లే ప్రాజెక్టు కుంగిపోయిందని, వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని మండిపడ్డారు. ఈ పాపమంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బండి సంజయ్ మండిపడ్డారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసే క్రమంలో రేవంత్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

# రహస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై కూడా మా ప్రత్యేక నిఘా ఉంది: సజ్జనార్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

నేడు ఐపీఎల్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు బెట్టింగ్ రాయుళ్లకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. క్రికెట్‌ను కేవలం ఆటలాగే ఆస్వాదించాలని, బెట్టింగ్ ఊబిలో పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. బెట్టింగ్‌పై పూర్తిస్థాయిలో నిఘా పెట్టామని, ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. గతంలో వందలాది బెట్టింగ్ యాప్‌లను నిషేధించినప్పటికీ, నిర్వాహకులు కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని సజ్జనార్ తెలిపారు. ముఖ్యంగా టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలుగా ఈ దందా కొనసాగుతోందని ఆయన వివరించారు. కేవలం డబ్బు కోసం ఇలాంటి ప్రమాదకరమైన యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్‌లైన్‌లోనే కాకుండా ఫామ్ హౌస్‌లు, రహస్య ప్రదేశాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పైనా ప్రత్యేక దృష్టి సారించామని కమిషనర్ పేర్కొన్నారు. బెట్టింగ్ కారణంగా అప్పులపాలై కుటుంబాలు వీధిన పడే పరిస్థితులు తెచ్చుకోవద్దని ఆయన సూచించారు. తమ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే, వెంటనే డయల్ 100కు గానీ, 94906 16555 వాట్సాప్ నంబర్‌కు గానీ సమాచారం అందించాలని ప్రజలను కోరారు.



# హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనంపై సభలో రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మెట్రో విస్తరణకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వాధీన ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను సమీక్షించినట్లు సభకు తెలిపారు. ప్రజారవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, ఈ నగరానికి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు కావలసిన ప్రణాళికలను రచించామని అన్నారు. అనంతరం అసెంబ్లీలో మెట్రో స్వాధీనంపై తీర్మానం ప్రవేశపెట్టగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మెట్రో స్వాధీనంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఇది ఏకగ్రీవ తీర్మానం కాదని, ఏకపక్ష తీర్మానమని అన్నారు. బీఆర్ఎస్ సభ్యుల అభిప్రాయం తీసుకోకుండా ఏకగ్రీవంగా బిల్లును ఎలా ఆమోదింపజేస్తారని ప్రశ్నించారు. ప్రకటన చేసే హక్కు ఉంది కానీ, చర్చ లేకుండా సభ్యులంతా ఆమోదించినట్లు ధన్యవాదాలు చెప్పడం సరికాదని అన్నారు.

# కరీంనగర్ జిల్లాలో ఆర్బీఎల్ బ్రాంచీలో భారీ కుంభకోణం

**కరీంనగర్, జై భీమ్ న్యూస్**

కరీంనగర్ జిల్లాలోని కిసాన్‌నగర్ ఆర్బీఎల్ బ్రాంచీలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. ఏడు మ్యూల్ ఖాతాల ద్వారా రూ.137 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరిపినట్లు అధికారులు తెలిపారు. ఈ ఖాతాల ద్వారా అక్రమ లావాదేవీలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. చైనా దేశానికి చెందిన మోసగాళ్లతో కలిసి సాయిరామ్ అనే వ్యక్తి కమీషన్ మీద ఈ మోసాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ప్రతి లావాదేవీపై క్రిప్టో కరెన్సీ ద్వారా సాయిరామ్ రెండు శాతం కమీషన్ తీసుకున్నట్లు తేలింది. ఈ బ్యాంకులో ఈ తరహా మోసానికి సంబంధించి ఎనిమిది కేసుల్లో 13 మంది నిందితులను అరెస్టు చేసినట్లు కరీంనగర్ సీపీ వెల్లడించారు. నిందితులకు కమీషన్ ద్వారా రూ.2 కోట్ల వరకు వచ్చాయని తెలిపారు. ఈ కేసులో నిందితులుగా ఇంజినీరింగ్, డిగ్రీ, డిప్లొమా విద్యార్థులు ఉండటం గమనార్హం.

# శ్రీవారి భక్తులకు అలర్ట్... శ్రీవాణి ట్రస్టు టికెట్ల విధానంలో మార్పులు

**తిరుమల, జై భీమ్ న్యూస్**

తిరుమల శ్రీవారి ఆన్ లైన్ కరెంటు బుకింగ్‌లో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేందుకు టికెట్ల జారీ విధానంలో టీటీడీ కీలక మార్పులు చేసింది. శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్ల జారీ విధానంలో భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఇకపై విరాళం, దర్శనం టికెట్లకు వేర్వేరుగా కాకుండా ఒకే లావాదేవీలో డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త విధానం శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చింది. గతంలో భక్తులు మొదట రూ.10,000 విరాళం చెల్లించి, ఆ తర్వాత రూ.500 దర్శనం టికెట్ బుక్ చేసుకోవాల్సి ఉండేది. ఈ ప్రక్రియలో విరాళం చెల్లింపు విజయవంతమైనా, సాంకేతిక కారణాల వల్ల దర్శనం టికెట్ ఖరారయ్యేలోపే కోటా పూర్తవడంతో చాలామంది ఇబ్బంది పడేవారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు టీటీడీ, విరాళం రూ.10,000, టికెట్ ధర రూ.500 కలిపి మొత్తం రూ.10,500 ఒకేసారి చెల్లించేలా మార్పులు చేసింది. ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ కోటా కింద టీటీడీ ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు 800 శ్రీవాణి టికెట్లను విడుదల చేస్తుంది. భక్తులు ఒకే లావాదేవీలో గరిష్టంగా నాలుగు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఈ చెల్లింపుల ప్రక్రియ కోసం యూనియన్ బ్యాంక్‌తో టీటీడీ ఒప్పందం చేసుకుంది. యూపీఐ, డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా సులభంగా చెల్లింపులు చేయవచ్చు. ఈ ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్‌తో పాటు, మూడు నెలల ముందుగా అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే సౌకర్యం యథావిధిగా కొనసాగుతుంది.

# మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీ సాక్షిగా ధ్వజమెత్తారు. సర్వే నంబర్ 62, 63లలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోందని ఆయన ఆరోపించారు. మైనింగ్ శాఖ నోటీసులు ఇచ్చినా, లేఖలు రాసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడి అరెస్టును ప్రస్తావిస్తూ హరీశ్ రావు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. చిన్న తప్పు చేశారనే నెపంతో మహిపాల్ రెడ్డి తమ్ముడిని రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి నెల రోజులు జైల్లో పెట్టారని, మరి అంతకంటే పెద్ద అక్రమాలకు పాల్పడుతున్న మంత్రి సంస్థపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. "అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా?" అని మండిపడ్డారు. తన ట్వీట్లపై మంత్రి పొంగులేటి 'మొరిగే కుక్కలు' అంటూ చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అక్కడ కాంగ్రెస్ జెండాలు ఉన్న ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అది కచ్చితంగా పొంగులేటి సంస్థేనని స్పష్టం చేశారు. ఆయన మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని, అందుకే వెంటనే రాజీనామా చేసి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి ఒక అల్టిమేటం జారీ చేశారు. "నేను చెప్పేవి అబద్ధాలైతే నన్ను ఉరి తీయండి లేదా ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయండి. ఒకవేళ నేను చెప్పేవి నిజాలైతే మాత్రం వెంటనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి" అని సంచలన ప్రకటన చేశారు. ఈ సవాల్‌తో అసెంబ్లీలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

# 22 ఏళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్న ప్రేమజంటకు ప్రతి ఏటా పెళ్లి!



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రేమించిన వారిని ఒకటి చేయలేకపోయామన్న ఆవేదన వారిని వెంటాడుతూనే ఉంది. 22 ఏళ్ల క్రితం తమ ప్రేమను పెద్దలు అంగీకరించలేదని బలవన్మరణానికి పాల్పడిన ఓ ప్రేమజంట విగ్రహాలకు వారి కుటుంబ సభ్యులు ప్రతి ఏటా పెళ్లి చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే, మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడు తండాకు చెందిన రామ్ కోటి అనే యువకుడు 22 ఏళ్ల క్రితం ఓ యువతిని ప్రేమించాడు. అయితే వారి ప్రేమను పెద్దలు అంగీకరించలేదు. దీంతో మనస్తాపానికి గురైన ఆ జంట ఆత్మహత్య చేసుకుంది. కొడుకు మరణాన్ని తట్టుకోలేని రామ్ కోటి తల్లిదండ్రులు, ఇంటి ఆవరణలోనే ఓ గుడి కట్టించారు. ఆ గుడిలో కొడుకు రామ్ కోటితో పాటు అతని ప్రియురాలి విగ్రహాలను కూడా ప్రతిష్టించారు. అంతటితో ఆగకుండా, చనిపోయిన తమ కొడుకు కోరికను తీర్చాలనే తపనతో ప్రతీ ఏటా శ్రీరామ నవమి పర్వదినాన వారి విగ్రహాలకు శాస్త్రోక్తంగా వివాహం జరిపిస్తున్నారు. తమ చేతుల మీదుగా ఒకటి కాలేకపోయిన జంటను, కనీసం ఈ రూపంలోనైనా కలిపి వారు సంతృప్తి చెందుతున్నారు. ఈ ఏడాది కూడా శ్రీరామ నవమి సందర్భంగా వారి విగ్రహాలకు పెళ్లి జరిపించగా, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇది చూసిన పలువురు నెటిజన్లు తీవ్ర భావోద్వేగానికి గురవుతున్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణునలు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.




# ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి. ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శుభ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



## గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.



## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి. అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పొడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పొడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పొడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పొడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.